అద్దె భవనంలో అరకొర వసతులు



రేకుల షెడ్డులో కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ పాఠశాల



అసంపూర్తిగా ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాల భవన నిర్మాణం

- నత్తనడకన సాగుతున్న కొండమల్లేపల్లి కేజీబీవీ భవన నిర్మాణ పనులు
- విద్యార్థినులకు తప్పని తిప్పలు

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల(కేజీబీవీ) అద్దె భవనంలో(రేకుల షెడ్డు)లో కొనసాగుతుండడంతో సరైన సౌకర్యాలు లేక బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో మండల పరిధిలోని కొల్‌ముంతలపహాడ్ గ్రామపంచాయతీలో రూ.3.35కోట్ల వ్యయంతో అప్పటి మంత్రి జగదీశ్‌రెడ్డి కేజీబీవీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కానీ మూడు సంవత్సరాలు గడుస్తున్నా నిర్మాణ పనులు పూర్తి కాలేదు.

ప్రహరీ చిన్నగా ఉండడంతో..

అద్దె భవనానికి సుమారు నెలకు రూ.లక్ష అద్దె చెల్లిస్తున్నారు. కానీ భవనంలో వసతులు కరువయ్యాయి. అంతేకాకుండా ప్రహరీ చిన్నగా ఉండడంతో గత సంవత్సరం ఓ ఆగంతకుడు పాఠశాలలోకి చొరబడడంతో బాలికలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనతో పోలీసులు కొద్దిరోజుల వరకూ పహారా కాశారు. అయినప్పటికీ అప్పుడప్పుడు కొందరు ఆకతాయిలు బయటి నుంచి రేకుల షెడ్‌పై రాళ్లు విసురుతుండడంతో విద్యార్థినులు భయాందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా.. కొండమల్లేపల్లి కేజీబీవీ భవనంలో గత సంవత్సరం షార్ట్ సర్క్యూట్ రావడంతో మూడు నెలల పాటు దేవరకొండ కస్తూర్బా పాఠశాలలోనే తరగతులు నిర్వహించారు. ఆ తర్వాత తిరిగి కొండమల్లేపల్లి అద్దె భవనానికి మార్చారు. ఇప్పటికైన అధికారులు స్పందించి కేజీబీవీ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

పనులు పూర్తికాగానే నూతన భవనంలోకి పంపిస్తాం

కాంట్రాక్టర్ బిల్డింగ్ పనులు పూర్తి చేయకపోవడంతో ఆలస్యం అవుతుంది. నిర్మాణ పనులు పూర్తికాగానే విద్యార్థినులను నూతన భవనంలోకి పంపిస్తాం. ఎమ్మెల్యే బాలునాయక్ ఇటీవల కేజీబీవీ హెచ్‌ఎంలతో పాటు అధికారులతో రివ్యూ నిర్వహించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

సరిత, జీసీడీఓ, నల్లగొండ

సరైన ధ్రువపత్రాలు ఉంటేనే ఆన్‌లైన్ చేయాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ: భూ సమస్యలకు సంబంధించి మీ సేవా, ఆన్‌లైన్ కేంద్రాల నిర్వాహకులు అర్జీదారుల నుంచి సరైన ధ్రువపత్రాలు ఉన్న వాటిని మాత్రమే ధరణి మాడ్యుల్స్‌లో ఆన్‌లైన్ చేయాలని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు సూచించారు. గురువారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మీసేవా కేంద్రాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. భూసమస్యలపై ధరణి మాడ్యుల్స్‌లో దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మీసేవా కేంద్రాల నిర్వాహకులు నిర్ణీత చార్జీలు మాత్రమే వసూలు చేయాలన్నారు. సమావేశంలో తహసీల్దార్లు హరిబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

దేవరకొండ: దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి డిమాండ్ చేశారు. గురువారం ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా ఆస్పత్రి అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. జూలై 10వ తేదీ లోగా కార్మికులకు జీఓ ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని, లేకుంటే మరో సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి అలమోని మల్లయ్య, రాజేశ్వరమ్మ, పల్లె వెంకటయ్య, భద్రమ్మ, జానకి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రి ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

క్లుప్తంగా

తిరిగి ప్రారంభమైన భూ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ

డిండి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవల జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో 15 రోజుల పాటు భూ రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దీంతో భూక్రయ, విక్రయదారులు ఇబ్బందులు పడుతుండటంతో ఈనెల 15న 'సాక్షి' దినపత్రిక 'నిలిచిన భూ రిజిస్ట్రేషన్లు' శీర్షికన కథనం ప్రచురించింది. ఈ విషయం ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ నారాయణరెడ్డి దృష్టికి వెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు సంబంధిత రెవెన్యూ అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో నూతన కంప్యూటర్లు, స్కానర్‌తో పాటు ఇతర సామగ్రిని గురువారం ఏర్పాటు చేశారు. దీంతో కార్యాలయంలో భూ రిజిస్ట్రేషన్లు తిరిగి ప్రారంభమయ్యాయి.

భగీరథ నీరు పరిశీలన



భగీరథ నీటిని పరిశీలిస్తున్న అధికారులు

త్రిపురారం: మిషన్ భగీరథ ఎస్‌ఈ ఆదేశాల మేరకు త్రిపురారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో జిల్లా ల్యాబ్ అధికారి వీరారెడ్డి, జిల్లా నీటి నాణ్యత పరిశీలకుడు యాసిన్‌స్ గురువారం గ్రామంలో పర్యటించి మిషన్ భగీరథ నీటిని పరిశీలించారు. ఈ నెల 19వ తేదీన సాక్షి దినపత్రికలో 'పచ్చ రంగులో భగీరథ నీరు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన జిల్లా అధికారులు గ్రామంలో పర్యటించి వాటర్ ట్యాంక్‌లు, నల్లాల నుంచి వచ్చే భగీరథ నీటిని సేకరించి పరీక్షలకు పంపించారు. భగీరథ నీటి సరఫరాపై జిల్లా అధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.

16 ద్విచక్ర వాహనాలు సీజ్

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా, ఎటువంటి ధ్రువపత్రాలు లేని 16 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు సీఐ ధనుంజయ తెలిపారు. నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఎస్‌ఐ రామ్మూర్తి, కానిస్టేబుల్ హేమునాయక్, బాలాజీ తదితరులున్నారు.

నంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్

చింతపల్లి: మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద గురువారం పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో నంబర్ ప్లేట్ లేని ఆరు వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ నర్సింహులు మాట్లాడుతూ.. వాహనదారులు లైసెన్స్, ఆర్సీ తదితర ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ మున్సిపాలిటీలో ప్రజాపాలన దరఖాస్తులను గురువారం మున్సిపల్ ఆర్‌ఓ కళ్యాణి ఆధ్వర్యంలో స్వీకరించారు. ఆసరా పింఛన్లు, ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రైతు భరోసా, మహాలక్ష్మి, ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలకు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

యోగాతో మానసిక ప్రశాంతత



యోగా చేస్తున్న విద్యార్థులు

మిర్యాలగూడ: యోగాతో విద్యార్థుల్లో మానసిక ప్రశాంతతోపాటు ఏకాగ్రత అలవడుతుందని ఎంఈఓ బాలాజీనాయక్, ఫైర్ స్టేషన్ ఎస్‌ఐ యాదగిరి అన్నారు. యోగా డేను పురస్కరించుకుని గురువారం మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్‌బోర్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, క్లియో స్పోర్ట్స్ అకాడమీ, వేట్రోస్ సినీ ఫ్లెక్స్, బంగారుగడ్డ అగ్నిమాపక కేంద్రం, మినా ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యార్థులు యోగా ఆసనాలు వేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుల్‌రాజ్, కోఆర్డినేటర్ కోమలి, వీరు, శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న నివేదితారెడ్డి

పెద్దవూర: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితారెడ్డి ఆరోపించారు. గురువారం పెద్దవూర మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలతో పాటు రైతుబంధు, రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఆరునెలలైనా వాటి జాడలేదన్నారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏరుకొండ నర్సింహ, నాయకులు నంద్యాల ప్రవీణ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వానాకాలం యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేయాలి



మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

- అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్ర

దేవరకొండ: దేవరకొండ మున్సిపాలిటీలో వానాకాలం యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేయాలని అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్ర మున్సిపల్ అధికారులకు సూచించారు. గురువారం దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను గుర్తించడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పట్టణంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులు పరిశీలించారు. మున్సిపాలిటీలో 24వ తేదీ నుంచి ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణకు ఏర్పాటు చేసిన హాల్‌ను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ సుదర్శన్‌రెడ్డి, ఏఈలు రాజు, సక్రునాయక్ తదితరులున్నారు.

ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ: ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఇందిర కోరారు. గురువారం దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణికి సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇక నుంచి ప్రతి సోమవారం ఉదయం 10:30గంటలకు దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ సంతోష్‌కిరణ్, ఎంపీడీఓ సుదర్శన్‌రెడ్డి, ఎంపీఓ నీలిమ, ఏపీఎం జయ ప్రసాద్, ఏపీఓ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి: ప్రతి సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్, మండల నోడల్ అధికారి, ఎంపీడీఓ కరుణాకర్‌రావు తెలిపారు. గురువారం అడవిదేవులపల్లిలోని రైతు వేదికలో మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వారు పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన ఆల్బెండజోల్ మాత్రల పంపిణీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ ఎండీ మోహసిన్ బిన్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, సీహెచ్‌ఓ షాహిద్, అబ్బాస్ అలీ తదితరులున్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ప్రజావాణి కార్యక్రమం ఇక నుంచి ప్రతి సోమవారం మండల స్థాయిలోనే నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు.



తిరుమలగిరి: మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి కిరణ్‌కుమార్

డిండి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశం మందిరంలో ఈనెల 24 నుంచి ప్రారంభమయ్యే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ డానియల్ కోరారు. గురువారం డిండి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణికి సంబంధించి అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ తిర్పతయ్య, ఎంపీఓ రమేష్, ఎంఈఓ సామ్యానాయక్, ఏఓ నాగేశ్వరరావు, మండల వైద్యాధికారి శైలి పాల్గొన్నారు.

పరస్పర సమన్వయంతో అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న ఎంపీపీ అనుముల పాండమ్మ

త్రిపురారం: అధికారులు, ప్రజాప్రతినిధుల పరస్పర సమన్వయంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతి అన్నారు. గురువారం త్రిపురారంలోని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అనుముల పాండమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమ పథకాలపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా అర్హులకు అందే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ విజయ కుమారి, వైస్ ఎంపీపీ అవిరెండ్ల మట్టయ్య, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, పీఆర్ ఏఈ శ్రీనివాస్, ఏఓ పార్వతీ చౌహాన్, వైద్యాధికారి శంకర్ నాయక్, పశువైద్యాధికారి డాక్టర్ శశికళ, ఏపీఓ శ్యామల, ఏపీఎం అశోక్ కుమార్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని వినతి

మిర్యాలగూడ టౌన్: దామరచర్ల మండలంలోని కపూరతండా, శాంతినగర్‌తో పాటు పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని లంబాడీ ఐక్యవేదిక లైవ్ అసెంబ్లీ కోఆర్డినేటర్ సూర్యనాయక్ కోరారు. ఈమేరకు గురువారం ఆర్టీసీ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో భగవాన్ నాయక్, పాండునాయక్, విజయ్‌కుమార్, ప్రసాద్ నాయక్, రాంబాబునాయక్, బాలకృష్ణానాయక్, సర్దార్‌నాయక్, చందునాయక్, రాజ్‌కుమార్‌నాయక్, ఇస్లావత్ హన్యానాయక్, దశ్రునాయక్, శివనాయక్, ఈశ్వర్‌నాయక్, శంకర్‌నాయక్ ఉన్నారు.



ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న లంబాడీ ఐక్యవేదిక నాయకులు

పోరాటాల ఫలితమే సబ్ కలెక్టర్ నియామకం

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ జిల్లా కోసం చేసిన పోరాట ఫలితంగానే సబ్ కలెక్టర్‌ను నియమించినట్లు జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యుడు మాలోతు దశరథనాయక్, మారం శ్రీనివాస్, మాడుగుల శ్రీనివాస్, బెజ్జం సాయి తెలిపారు. గురువారం స్థానిక తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద వారు మాట్లాడారు. మిర్యాలగూడకు సబ్ కలెక్టర్ నియామకంతో ప్రజలకు అన్ని రకాల సేవలు అందుబాటులో వస్తాయన్నారు. సమావేశంలో షోయబ్, నాగభూషణం, జయరాజు, సైదులు, మహేష్, తిరుపతయ్య, యాదగిరి, చంద్రశేఖర్, శ్రీనివాస్ తదితరులున్నారు.



అమరవీరుల స్థూపం వద్ద మాట్లాడుతున్న జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ నాయకులు

వైద్యరంగానికి ప్రభుత్వం పెద్దపీట



దేవరకొండ: విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



మిర్యాలగూడ అర్బన్: ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

- ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ: రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా దేవరకొండ మండల పరిధిలోని తూర్పుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆయన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. 1- 19ఏళ్ల వయసు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కృష్ణకుమారి, కొర్ర రాంసింగ్, కిన్నెర హరి కృష్ణ, దయానంద్, వెంకటయ్య, నాగరాజు నాయక్, వైద్యసిబ్బంది తదితరులున్నారు.

ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణిస్తారు

మిర్యాలగూడ అర్బన్: విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణిస్తారని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మిర్యాలగూడ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.

ఈదులగూడెం పాఠశాలలో..

మిర్యాలగూడలోని ఈదులగూడ ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్లలో కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్ల నాగమ్మ, బండి యాదగిరిరెడ్డి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబిదా బేగం పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని ఈదులగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు గురువారం కౌన్సిలర్‌లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బండి యాదగిరిరెడ్డి, చల్లా నాగమ్మవెంకన్న ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అబిదాబేగం, అంగన్‌వాడీ టీచర్ బొందు పార్వతి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

అడవిదేవులపల్లి: మండలంలోని మొల్కచర్ల గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాంనాయక్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, లక్ష్మీప్రసన్న, కృష్ణయ్య, వీరేశ్ ఉన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు మధుసూదన్, భాను, మోతీలాల్, పార్వతమ్మ, సునీత పాల్గొన్నారు.

పెద్దవూర: మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి కొల్లు బాలకృష్ణ, ఉపాధ్యాయులు కృష్ణ, షాహీన్‌బేగం, రామయ్య, సైదులు, షబ్బీర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణపై ప్రత్యేక దృష్టి

త్రిపురారం: విద్యార్థుల్లో మానసిక, శారీరక ఎదుగుదలపై ప్రభావం చూపే నులి పురుగులను నివారించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ తెలిపారు. గురువారం త్రిపురారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నీట్ రద్దు చేయాలి

మిర్యాలగూడ అర్బన్: నీట్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్వీ నాయకులు గురువారం మిర్యాలగూడలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ షోయబ్, నాయకులు మహేష్‌నాయుడు, శ్రీకాంత్, శోభన్‌బాబు, సుభాని, గణేష్‌రెడ్డి, ఇర్ఫాన్, నాగరాజు, ఓంకార్, తేజ, శ్రవణ్ తదితరులున్నారు.

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం



ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎన్‌ఎస్‌యూఐ నాయకులు

మిర్యాలగూడ: నీట్‌ను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్ డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడ రాజీవ్ చౌరస్తా వద్ద ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. వైద్య విద్యలో ప్రవేశాలకు నిర్వహించే ప్రశ్నపత్రం లీక్ కావడానికి కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి ఇందుకు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ సలీం, నాయకులు తలకొప్పుల సైదులు, గౌస్, వెంకటేష్‌గౌడ్, ఇమ్రాన్, వినోద్, సంజీవ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంగ్లిష్ మీడియం

మిర్యాలగూడ టౌన్: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఈ విద్యాసంవత్సరం నుంచి ఆంగ్ల మాధ్యమంలో బోధించనున్నట్లు మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ మమత, అడవిదేవులపల్లి సూపర్‌వైజర్, శిక్షణ ట్రైనర్ నాగమణి తెలిపారు. గురువారం మిర్యాలగూడలోని వాసవి భవనంలో అంగన్‌వాడీ టీచర్లకు ప్రీ స్కూల్ విద్యాబోధనపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రేవతి, పద్మ, రాధిక, నజీమాబేగం, సుశీల, పోషణ అభియాన్ డీపీఏ సైదమ్మ, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత తదితరులున్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని మండల ఎంఎస్‌ఓ శ్రీనివాస్ అన్నారు. గురువారం తిరుమలగిరి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నోవ, రెడ్యా నాయక్, మధుసూదన్, భాను, మోతీలాల్, రాహెల్ కుమారీ, శశిధర్‌రెడ్డి, పార్వతమ్మ, సునీత, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లు



మిర్యాలగూడలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న బీసీ యువజన సంఘం నేతలు



దేవరకొండ: ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నా.. విద్యాశాఖ పట్టించుకోవడం లేదని మిర్యాలగూడలోని మండల రిసోర్స్ భవనం ఎదుట సామాజిక కార్యకర్తలు గురువారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో సరికొండ రుషికేశ్వర్‌రాజు, చిలుముల కొండలు, ఉప్పతల మహేష్, మాలమహానాడు విద్యార్థి విభాగం జాతీయ కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రవీందర్ నాయక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, హరినాయక్ తదితరులున్నారు.

డీఈఓకు వినతి

ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చేపట్టాలని కోరుతూ బీసీ విద్యార్థి, మాల మహానాడు విద్యార్థి సంఘం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నల్లగొండలో డీఈఓ భిక్షపతిని కలిసి వినతిపత్రం అందజేశారు. వారిలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగాని జనార్దన్ గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బట్టు శ్రీకాంత్ ఉన్నారు.

పట్టించుకోని అధికారులు

మిర్యాలగూడ టౌన్: ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫాం, పాఠ్యపుస్తకాల పేరుతో డబ్బులు అధికంగా వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ గురువారం మిర్యాలగూడలోని సాగర్‌రోడ్డులో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ యువజన సంఘం నాయకులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, నాయకులు ఆర్లపాడి శ్రీనివాస్, చిలకల మురళి యాదవ్, సిద్ధం రాజు, గంగాధర్, జానీ, ఉపేందర్, రమేష్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

దేవరకొండ: ప్రైవేట్ విద్యాసంస్థలు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యాహక్కు చట్టం అమలు చేయని పాఠశాలలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో 25శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వీఆర్‌పీ జిల్లా అధ్యక్షుడు కేతావత్ బాబురాం నాయక్, కొర్ర కిషన్‌నాయక్, లంబాడీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్, టీఎస్‌ఎస్‌ఎఫ్ ఇన్‌చార్జ్ జగన్‌నాయక్ ఉన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

మాడుగులపల్లి: నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మాడుగులపల్లి మండల ప్రత్యేక అధికారి, డీఈఓ భిక్షపతి అన్నారు. మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను ఏఓ సైదానాయక్‌తో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఎమ్మార్పీకి మించి విత్తనాలు, ఎరువులు అమ్మితే దుకాణాల లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. విత్తనాలు కొన్న రైతులకు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్లు, కాంప్లెక్స్ ఎరువుల విక్రయ రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన పలువురు రైతులకు ఫోన్ చేసి ధరల వివరాలు తెలుసుకున్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి భిక్షపతి

సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్: వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలపడంతో.. మిర్యాలగూడలో ఏరియా ఆస్పత్రి వైద్య సిబ్బంది గురువారం వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైద్య విధాన పరిషత్ రద్దు చేసి సెకండరీ హెల్త్ సర్వీస్‌గా మార్చాలని, ఉద్యోగులందరికీ ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జేఏసీ సభ్యులు కొండల్‌రెడ్డి, యూనస్, శాహిన్‌ఖాన్, హుస్సేన్ పాల్గొన్నారు.